విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విస్తృత పర్యటన

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలో ఉదయం ఏడు గంటలకు నుండి సాయంత్రం ఆరు గంటల వరకు విస్తృతంగా 40 గ్రామాలకు పైగా పర్యటించారు ప్రతి గ్రామంలోనూ సమస్యలు ఉన్నవారికి తక్షణమే పరిష్కారం జరిగేలా అధికారులను ఆదేశించారు ఏ కొత్తకోటలో సచివాలయ భవనాన్ని ప్రారంభించారు దుర్గ సముద్రం గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు అతి తక్కువ కాలంలోనే దుర్గ సముద్రం గ్రామంలో సచివాలయం రైతుబజా కేంద్రం హెల్త్ సెంటర్ అన్ని ఒకే చోట ఉండడం అందరికీ సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో ఏ సమస్య లేకుండా వాలంటీర్లు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జడ్పిటిసి మెంబర్ దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మిదింటి కిషోర్ మాజీ ఎంపీపీ రెడ్డి ప్రకాష్ దుర్గ సముద్రం పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు దాదేపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు సనా వల్ల ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రం ప్రారంభించడం దాదేపల్లి గ్రామస్తులు చేసుకున్న పుణ్యం అన్నారు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .దుర్గ సముద్రం సర్పంచ్ సరస్వతమ్మ ఏ కొత్తకోట సర్పంచ్ నాయకులు షఫీ చిన్న సిహెచ్ రెడ్డి కిషోర్ హరినాథ్ రెడ్డి మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి కృష్ణారెడ్డి మంజునాథ్ రెడ్డి చిన్ని జగన్మోహన్ రెడ్డి సచివాలయ సిబ్బంది వంశి జానకిరామ్ నందకుమార్ ఏ ఎం సునీత పోలీస్ సిబ్బంది పశువైద్యాధికారి పవన్ కుమార్ డాక్టర్ పవన్ కుమార్ రాజశేఖర్ ఎంపీడీవో తాసిల్దార్ అన్ని శాఖలకు చెందిన అధికారులు మరియు అంబేద్కర్ యువజన సంఘ నాయకులు బ్యాంకు రెడ్డప్ప శేఖర్ రమణ వాసు కూరపర్తి శ్రీనివాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

భారత్ యూత్ అవార్డు అందుకొన్న రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రముఖ పారిశ్రామికవేత్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సేవ దృపకరుడు బోడె రామచంద్ర యాదవ్ గురువారం రోజున ఢిల్లీలో కేంద్రమంత్రి. పగ్గన్ సింగ్ కులస్తే డెన్మార్క్ రాయబారి ప్రేడిస్రెన్ చేతుల మీదుగా భారత్ యూత్ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బోడే రామచంద్రా యాదవ్ మాట్లాడుతూ భారత్ గౌరవ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకమైన భారత్ యూత్ అవార్డు నా సేవలు గుర్తించి ఇచ్చినందుకు ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ అవార్డు మరింత సేవలు చేయడానికి దోహదపడుతుందని తెలియజేశారు ఈ అవార్డు రావడానికి సహకరించిన మిత్రులకు కుటుంబ సభ్యులకు ఆర్ సి వై టీం సభ్యులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేశారు.

2024లో టిడిపి విజయం తథ్యం : టిడిపి ఇన్చార్జి చిట్టి బాబు నాయుడు

విశాలాంధ్ర - కార్వేటి నగరం : 2024 లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని టిడిపి భీమినేని కిట్టి బాబు నాయుడు అన్నారు. గురువారం ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమ్మపల్లి పంచాయతీ పొన్నగలు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పాలనలో అవినీతి అక్రమ కేసులు పెరిగిపోయిందని అన్నారు. అర్హులుగా ఉన్న లబ్ధిదారులకు పెన్షన్ల రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఎక్కడ సభలు పెట్టిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. బుధవారం జరిగిన కందుకూరులో ప్రమాదవశాత్తు మృతి చెందిన టిడిపి కార్యకర్తలకు మౌనవహించారు. ఆ కుటుంబాలకు రాష్ట్ర టిడిపి అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన ప్రజలు టిడిపి పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రాయ్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, టిడిపి నాయకులు జనార్దన్ రాజు, వాసుదేవ రెడ్డి, అన్నామలై, బీగాల రమేష్, దామోదరం, ప్రసాద్ చిన్నప్ప రాజు కుమార్ స్వామి రాజు రుక్కు బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులలో మొదలైన అసంతృప్తి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: వైయస్సార్సీపి గ్రామ నాయకులలో అసంతృప్తి మొదలైంది. ఇటీవల ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయ కన్వీనర్ల నియామకాన్ని చేపట్టడంతో ఈ అసంతృప్తి బట్టబయలైంది. గురువారం సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బేరి పల్లె ,నూనె గుండ్లపల్లె గ్రామాలకు చెందిన అసంతృప్తి నాయకులు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమకు సచివాలయాల కన్వీనర్ల నియామకంలో ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వలేదని వాపోయారు. తొలి నుండి పార్టీ కోసం పనిచేసిన తమను నిర్లక్ష్యం చేయడం తగదు అన్నారు. ఒకే గ్రామాలలో పదవుల పంపిణీలు ఒక గ్రామానికే న్యాయం చేసి మరో గ్రామాన్ని ఇలా విస్మరించడం ఏమిటన్నారు కనీసం తమను సంప్రదించకపోవడం ఒకింత బాధ కలుగుతుందన్నారు. గుండ్ల కట్టమంచి గ్రామ కన్వీనర్ నియామకంలోను తమను ఎంత మాత్రం సంప్రదించలేదని కనీస గౌరవం ఇవ్వలేదని దళిత నాయకుడు గోవిందస్వామి విలేకరుల ఎదుట వివరించారు. మండలంలోని పలు గ్రామాలలో ఈ విధమైన పరిస్థితి నెలకొని ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ జయచంద్ర, బీసీ నాయకులు నాగరాజు,పాలాక్షి, గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించడమే ప్రభుత్వ లక్ష్యం:ఎంపిపి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాలమండలం ఎంపైపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు అరుణ్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబులను అందించే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు ముదిగోళం సురేందర్ రెడ్డి, మునస్వామి రెడ్డి,పాఠశాల చైర్మన్ ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని, ప్రతి విద్యార్థి ఈ ట్యాబులను ఉపయోగించుకొని, విద్యను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచంలోని తెలుగువారి గుండెచప్పుడే తానా

విశాలాంధ్ర - బంగారుపాళ్యం : ప్రపంచం లోని తెలుగువారి గుండెచప్పుడే తానా అని ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి అన్నారు గురువారం మండల కేంద్రమైన బంగారుపాళ్యంలో తానా చైతన్య స్రవంతి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అమెరికాలో 1978లో ఏర్పడిన తాన అప్పటినుండి ఇప్పటిదాకా నిర్విరామంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సంఘంలో అమెరికా లోన్ మే కాక ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, తమిళనాడు కర్ణాటకలోని తెలుగు ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఇటీవలే తానా సేవలను గుర్తించిన రెండు తెలుగు రాష్ట్రాలు బంగారు పతకాన్ని అందజేసినట్లు చెప్పారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి నిరుపేద బాలికలకు సైకిళ్లను అందించారు. నిరాదరణకు గురైన మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చాలని ఉద్దేశంతో కుట్టు మిషన్లను బహూకరించారు గ్రామాలలోని పలువురు రైతులకు తేలికపాటి పరికరాలు గల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తానా నిర్వాహకులు రవీంద్ర పొట్లూరి, సునీల్ పంత్రా, మోహన్ ఈదల, ఎమ్మెల్సీ రాజసింహులు, చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పులివర్తి నాని, కార్యదర్శి కోదండ యాదవ్, మండల టిడిపి అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్, మాజీ ఏ ఎం సీ చైర్మన్ జయచంద్ర నాయుడు, టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు భాష్యం వంశీ, భాష్యం మోహన్ నాయుడు, జనార్దన్ గౌడ్, తెలుగు యువత రమేష్, లోకనాధనాయుడు, నాగరాజు గౌడ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

డెయిరీని అమూల్ సంస్థకు అప్పజెప్పాలన్న నిర్ణయానికి స్వస్తి చెప్పాలి
రౌండ్ టేబుల్ సమావేశంలో పలు సంఘాల నేతలు డిమాండ్

విశాలాంధ్ర - చిత్తూరు : ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన వెంటనే సహకార రంగానికి మహర్దశ తీసుకొస్తామని చేసిన వాగ్దానాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి నీరుగార్చి విజయ డెయిరీని అమూల్‌కు అప్పజెప్పడం దుర్మార్గమైన చర్యని పలువురు రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం చిత్తూరు విజయ డెయిరీ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో డెయిరీ పునః ప్రారంభించాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు టి.జనార్ధన్, రైతు సంఘం నాయకులు హరిబాబు చౌదరి లు మాట్లాడుతూ 600 కోట్ల పైగా ఆస్తులున్న విజయ డైరీ ని అమూల్ వంటి కార్పోరేట్ దిగ్గజాలకు అప్పజెప్పడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పథకం ప్రకారం సహకార రంగాన్ని నిర్వీర్యం చేస్తూ రైతాంగం కడుపు కొడుతోందని విమర్శించారు. చిత్తూరు జిల్లాలో 40శాతం రైతాంగం పాడి పరిశ్రమపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఈ నేపధ్యంలో విజయ డెయిరీ రైతన్నను ఆదుకుంటూ వినియోగదారులకు సైతం సరసమైన ధరలకు పాలు అందుబాటులో ఉండేదని పేర్కొన్నారు. అయితే సహకార డెయిరీ ని 99 సంవత్సరాల పాటు కారు చౌకగా లీజుకి ఇవ్వడం ఈ ప్రభుత్వానికి హక్కు లేదనివారు పేర్కొన్నారు.డెయిరీని కాపాడు కొనే క్రమం లో న్యాయ పోరాటానికి సైతం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలో భాగంగా లీటర్ పాలుకు నాలుగు రూపాయలు ప్రోత్సాహకం ఇస్తామని హామీ ఇచ్చి నేడు మరచి పోయారన్నారు రాబోయే ఎన్నికల్లో రైతాంగం ఆపార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. సిపిఐ, సిపియం జిల్లా కార్యదర్శులు ఎస్. నాగరాజన్, వి.గంగరాజులు మాట్లాడుతూ జిల్లాలో సహకార ఫ్యాక్టరీలు మూసి వేస్తూ రైతాంగం తో పాటు కార్మికుల కడుపు కూడా కొడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కార్మికులకు చెల్లించాలని బకాయిలు చెల్లించాలని లేనిచో ఉద్యమాలకు సన్నద్ధంకావాల్సివస్తుందని హెచ్చరించారు సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మునిరత్నం నాయుడు ఎఐటియుసి నాయకులు గోపీనాథ్, మణిలు మాట్లాడుతూ ఉద్యమానికి మద్దతు పలికారు..ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, మనోజ్ రెడ్డి,, గుణశేఖర్ రెడ్డి,. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి విజయ గౌరీ,జమిలాబి, జ్యోతి, రాజేశ్వరి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు వైసీపీ ప్రభుత్వం పెద్ద పీట: ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

విశాలాంధ్ర - ఐరాల : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తవనంపల్లి మండలం మత్యం సచివాలయ పరిధిలోని గ్రామాలలో పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబు గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి సమస్యలను తెలుసుకొని, అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దంపల్లి హరి రెడ్డి, ఎంపీపీ గీత హరికృష్ణ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మత్యం శరత్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఎంపీడీవో హరీ ప్రసాద్ రెడ్డి, మరియు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన కౌన్సిల్ సభ్యులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు ఇంచార్జ్ కమిషనర్ రసూల్ ఖాన్ గురువారం రోజున కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి చైర్మన్ హలీం భాష అధ్యక్షతన 2023-2024 గాను 37 కోట్ల 14 లక్షల 84 వేల 556 రూపాయలతో మున్సిపల్ బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ ను కౌన్సిల్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నామని 25 వ వార్డు కౌన్సిలర్ త్యాగరాజు తెలిపారు. ప్రజా రంజక బడ్జెట్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు బడ్జెట్ను తయారు చేయడానికి పనిచేసిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బడ్జెట్నుఆమోదించిన ప్రతి సభ్యునికి మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష ధన్యవాదాలు తెలుపుతూ ఈ బడ్జెట్ ద్వారా మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని వార్డులను అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు అంతేగాక రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి స్పెషల్ గ్రాంట్ మంజూరు చేయడం జరిగిందని ఆ నిధులతో అన్ని వార్డుల్లో అత్యవసరమైన సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి తన నిధుల నుండి మున్సిపల్ అభివృద్ధికి కేటాయించడం జరిగిందని ఈ నిధులను కూడా మున్సిపల్ పరిధిలో ఉపయోగించి ప్రజలకు సేవలు అందిద్దామని తెలియజేశారు అలాగే మున్సిపల్ సాధరణ సమావేశాన్ని నిర్వహించి పట్టణ అభివృద్ధిలో భాగంగా పలు బిల్లులను పలు అంశాలను ఆమోదించుకోవడం జరిగింది. కౌన్సిలర్ సభ్యురాలు రెడ్డమ్మ మాట్లాడుతూ అధిక మొత్తంలో పన్నులు బకాయి ఉన్న వారిని వదిలేసి 5000 లేదా 10000 బ్యాలెన్స్ ఉన్న పేదవారిని ఒత్తిడి చేయడం బాగులేదని తెలియజేశారు అధిక మొత్తంలో బాకీ ఉన్న వారి నుండి వసూలు చేసి మున్సిపల్ అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు నాగేంద్ర లలిత కుమారి కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫెడరల్ వ్యవస్థను కాపాడండి
చిత్తూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ నిరసన

విశాలాంధ్ర - చిత్తూరు: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం నిర్వీర్యం చేస్తూ ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నదని జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజన్, సహాయ కార్యదర్శి టి. జనార్ధన్ పేర్కొన్నారు. సిపిఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు చిత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ" మనువు" రాజ్యాంగానికి మద్దతు పలుకుతూ దేశంలో కల్లోలాలు సృష్టిస్తోందని పేర్కొన్నారు.. సమాఖ్య ప్రభుత్వంలో రాష్ట్రాలకు,కేంద్రానికి సమాన అధికారులు ఉన్నా రాష్ట్ర ల హక్కులు హరించి వేస్తుందని తెలిపారు. ఒకే చట్టం ,ఒకే దేశం ఒకే భాష అంటూ ఇప్పటికే దేశంలో విభజన రాజకీయాలకు, మత విద్వేషాలకు అవకాశం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. జీఎస్టీ రద్దు, పేరుతో రాష్ట్రాల హక్కులు లాక్కున్నారని అన్నారు. గవర్నర్ల వ్యవస్థ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించక కేంద్రం తొత్తులుగా ఉంటూ రాష్ట్ర అధికారాలలో జోక్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కేరళ, తమిళనాడు,తెలంగాణల గవర్నర్లు దూకుడుగా వ్యవహరిస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారన్నారు.. రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వీసీ గోపీనాథ్, సీనియర్ నాయకుడు మణి, ముని రత్నం నాయుడు,విజయ గౌరీ, జమిలాబి, బాలాజీ పాల్గొన్నారు.

మరణించిన టిడిపి నాయకులకు ఘన నివాళులు



విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా కందుకూరు బహిరంగ సభలో తొక్కిసలాటలో దురదృష్టవంతు మరణించిన టిడిపి నాయకులకు పట్టణ మరియు మండలం సంబంధించిన నాయకులు కార్యకర్తలు గోకుల్ సర్కిల్ నందు శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు బాలాజీ రాయల్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కందుకూరు సభలో మరణించిన టిడిపి నాయకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పోలీస్ గిరి నాయకులు సివిరెడ్డి కుమార్ సద్దాం నౌషాద్ నూరుల్లా షామీర్ రమేష్ పాల్గొన్నారు.

నగిరిలో ఆర్టీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలిఏఐటియుసి

విశాలాంధ్ర-నగిరి : నగిరిలో ఆర్టీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐటీ యూసీ ఆధ్వ ర్యంలో ఆటో ట్యాక్సీ డ్రైవర్లు నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర టాక్సీ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి భాషా అధ్యక్ష తన ధర్నా నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ జిల్లాలు విభజన జరిగిన తర్వాత నగరి నియోజకవర్గాన్ని మూడు మండలాలు కలిపి చిత్తూరు జిల్లాలో కలప డం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే అధికారులు ఆర్టీవో కార్యాల యాన్ని నగిరిలో ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆర్టిఓ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి తెలియ పరచమని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటిసి సీనియర్ నాయకులు వేలన్, ఆటో టాక్స్ అధ్యక్ష కార్యదర్శులు భాషా శేఖర్ ప్రసాదు సత్తార్, గోవింద్ రెడ్డి రాజా, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

నగదు దొంగలించిన ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర- పలమనేరు : నగదు దొంగలించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. డిఎస్పీ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో వాటర్ సూపర్వైజర్గా పని చేస్తున్న గాంధీనగర్ కు చెందిన ప్రశాంత్ కుమార్ 4న అవసరాల నిమిత్తం గంగమ్మ గుడి వీధిలో ఉన్న ఎస్బిఐ బ్యాంక్ నందు 1,15వేలు విత్ డ్రా చేసుకొని తన ద్విచక్ర వాహనంలో నగదు పెట్టి ఇంటికి వెళ్లి చూడగా నగదు మాయమైంది. వెంటనే అతను స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ పుటేజ్ ద్వారా కర్ణాటక రాష్ట్రం శివ మొగ్గ జిల్లా భద్రావతి కేశవ పుర కు చెందిన సునీల్ అలియాస్ బాలు అతని తమ్ముడు విష్ణు ఈశ్వర్ ముగ్గురు గురువారం మధ్యాహ్నం మళ్లీ టౌన్ మదనపల్లి రోడ్డు లోని కెనరా బ్యాంకు సమీపంలో వచ్చి బ్యాంకులో డబ్బులు అను డ్రా చేసుకొని పోతున్న వారిని గమనించి వారిని పట్టుకుని దొంగలించిన 70, వేలు ఎంహెచ్ 11సిటి 6640 నెంబరు గల బజాజ్ పల్సర్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన క్రైమ్ పార్టీ శ్రీనివా సులు, అల్లావుద్దీన్ లను సీఐ చంద్రశేఖర్ ఎస్సై నాగరాజ్ అభినందించారు.

కందుకూరు అమరులకు టిడిపి ఘన నివాళి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు ప్రమాదవశాత్తు మృతి చెందడాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు విచారం వ్యక్తం చేశారు. కందుకూరు దుర్ఘటనలో అసువులు బాసిన తమ తోటి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల అకాలమరణం తమకెంతో తీరని లోటని విచారం వ్యక్తం చేస్తూ, కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దశర ధాచారి, మిన్నల్ రవి, షేక్ జిలానీ, ఖాదర్ భాషా, ఢిల్లీ బాబు, కాసరం రమేష్, సుబ్బయ్య, సుమతి, నివేదిత మోరె, నారాయణ, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, వజ్రం కిషోర్, మునిరాజా యాదవ్, రామకృష్ణ యాదవ్, అబ్దుల్ కరీం, షఫి, మహ్మద్ రఫీ, అహమ్మద్, భాస్కర్, మణి, మస్తాన్, కన్నావరం హరి, కోబాకు లక్ష్మణ్, గౌతమ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడి చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు : గంగమ్మ గుడి చైర్మన్ నరేష్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ మున్సిపల్ చైర్పర్సన్ పవిత్ర మురళీకృష్ణ ఆధ్వర్యంలోకేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు కోటి అమ్ములు జనార్ధన్ హరీష్ హేమంత్ రాజేష్ వీరి ఆధ్వర్యంలో గంగమ్మ గుడి చైర్మన్ నరేష్‌కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి బలిజ కుటుంబ సభ్యులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, వెంకటేష్, భాస్కర్, హేమగిరి, ముజ్జు, హేమంత్ యాదవ్, ప్రసాద్ రెడ్డి,అనిల్, ఖాదర్, మనోజ్ లోకేష్,అష్రఫ్, భాను,ప్రవీణ్ మహేష్ సుభాష్,తదితరులు పాల్గొన్నారు.

ఐరాల సింగల్ విండో చైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండల సింగల్ విండో చైర్మన్ గా మొరుంపల్లి పంచాయతీ ఐలవారిపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ సి .చంద్రశేఖర్ రెడ్డి ఐరాల మండల సింగల్ విండో చైర్మన్ గా నియమితులైనారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సింగిల్ విండో చైర్మన్ పదవి అప్పగించిన పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు. నేను వైఎస్ఆర్సిపి పార్టీకి చేసిన కృషి ఫలితంగా ఈ పదవి నాకు లభించిందని అన్నారు. మండల సీనియర్ నాయకులు, నాయకులు,కార్యకర్తలను కలిసి పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

ఎంపీడీవోకు సన్మానం



విశాలాంధ్ర - పెద్దపంజాణి : నూతన ఎంపీడీవో శ్రీనివాస విశ్వనాథ్ ను గురువారం ప్రజా ప్రతినిధులు కలసి ఘనంగా సన్మానించారు. గత కొన్నాళ్లుగా సూపరిండెంట్ గా పనిచేస్తున్న భాస్కర్ ఇన్చార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఒంగోలు ఎస్సీ కార్పొరేషన్ విభాగంలో నిర్వహిస్తున్న శ్రీనివాస విశ్వనాథ్ పెద్దపంజాణి ఎంపీడీవోగా బదిలీపై వచ్చారు. ఈ మేరకు మండల కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడి బాబు, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సర్పంచులు రమేష్ బాబు హరినాథ్, రవికుమార్, అఖిల జాఫర్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఎంపీడీవోని కలిశారు.

నేటి తరానికి సాంకేతిక విద్య

విశాలాంధ్ర - ఐరాల : విద్యార్థులు సాంకేతికత ను అలవరుచుకుని ఉన్నత ప్రమాణాలతో చదువు అభ్యసించాల ని ప్రదానో పాద్యాయులు శాంత కుమారి అన్నారు. ఐరాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయురాలు శాంతా కుమారి బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ మా ఉన్నత విద్యకు దోహదపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయ చంద్ర నాయుడు, జగన్నాథయ్య, హరి ప్రసాద్, జగదీష్ నాయుడు, నందగోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, సతీష్ నందా, సుమతి, ధనలక్ష్మి, శోభారాణి, మనోరమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అంతరాష్ట్ర ముఠా అరెస్టు

విశాలాంధ్ర - చిత్తూరు : ఏటీఎంల వద్ద చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసి లక్ష 15 వేల రూపాయల నగదును ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పలమనేరు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు . కర్ణాటక రాష్ట్రం శివమొగ్గకు చెందిన సునీల్ , విష్ణు, ఈశ్వర్ అనే ముద్దాయి లు గత కొంతకాలంగా పలమనేర్ పరిసర ప్రాంతాల్లో ఏటీఎంలో బ్యాంకుల వద్ద డబ్బులు డ్రా చేసుకొని వెళుతున్న వ్యక్తుల నుంచి చాకచక్యంగా చోరీలు పాల్పడే వారిని. ఈ విషయం గా ఫిర్యాదులు అందడంతో ప్రత్యేక పోలీస్ బృందాలు వీరిపై నిఘా ఉంచడంతో గురువారం ఉదయం పలమనేరు పరిసర ప్రాంతాల్లో ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి లక్ష 15 వేల నగదు ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీరిపై కర్ణాటక తదితర రాష్ట్రాల్లో కూడా పలు కేసు లు నమోదు అయినట్లు తెలిపారు.

సస్యరక్షణ పాటిస్తే మామిడిలో అధిక దిగుబడి సాధ్యం
-జిల్లా ఉద్యాశాఖ అధికారి మధుసూధన్రెడ్డి

విశాలాంధ్ర-కార్వేటినగరం: మామిడి సాగులో సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మామిడి రైతులకు పూత, పిందె దశలో చేపట్టాల్సిన సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆనంతరరాజపేట ప్రొఫెసర్ డాక్టర్ ఎం. రామయ్య మాట్లాడుతూ "కాయదశలో పండు ఈగ నివారణకు కోతకు మూడు వారాలకు ముందు డెల్టామెత్రిస్ 10.5 ఎంఎల్ కు ఒక లీటర్ నీళ్ల లేదా వేప నూనె 2 ఎంఎల్కు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపికి లతబాలాజీ,మండల కన్వీనర్ ధనంజయవర్మ, ముండి శైర్మన్ క్రిష్ణయాదవ విండో అధ్యక్షుడు లోకనాదరెడ్డి, ఎంపిడివో మోహలిమురలి,వ్యవసాయ ఆధికారిణి హేమలత,ఏవోలు గాయత్రి,హిమాద్రి, రైతుభరోసా సిబ్బంది రైతులు పలువురు ఉన్నారు.

పద్యం తెలుగువారి సొత్తు



పలమనేరు- విశాలాంధ్ర : పద్యం అనేది తెలుగు వారికి మాత్రమే సొంత మైన సొత్తు అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాదం నాయుడు తెలిపారు గురువారం స్థానిక గురుకుల పాఠశాలలో చదివే 500 మంది పిల్లలకు నీతి పద్యాలు పుస్తకాలను ఉచితంగా పంచి పెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపద్యాలు వ్యక్తిత్వం వికాసాన్ని పెంచుతుందన్నారు 100 పద్యాలు నేర్చుకున్న పిల్లల అందరికీ బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ సీతారామయ్య తాతయ్య నరేంద్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి

రూ.5లక్షల రూపాయలకై పోరాడాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : జగనన్న కాలనీల ఇంటి నిర్మాణం కై ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తిరుపతి బైరాగి పట్టెడులోనే సిపిఐ కార్యాలయంలో తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం ఏ చిన్నిరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశ మునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణం అసంపూర్తిగా ఉందని జగనన్న కాలనీ పేరుతో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలలో ఇంటి నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం అందిస్తున్న 1,80,000 సరిపోదని ఇంటి నిర్మాణం పూర్తిగా చేయడానికి ఐదు లక్షల రూపాయలైనా అవసరం ఉంటుందని అందుకోసం సిపిఐ లబ్ధిదారులకు సాధించేంతవరకు పోరాడాలని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసహనానికి గురై పేదల పెన్షన్లు , సంక్షేమ పథకాలు రద్దుచేస్తామనడం జిల్లా కలెక్టర్ల ద్వారా తిట్టండి అని ప్రోత్సహించడం చూస్తుంటే ప్రభుత్వం భయాందోళనలో ఉన్నట్టుగా అనిపిస్తుందని ఆయన ఎద్దేవ చేశారు. జగన్మోహన్ రెడ్డి చర్యల వల్ల అధికారులు సైతం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , దానికి తోడుగా ప్రతిపక్ష పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు రోడ్ షోకు పెద్ద సంఖ్యలో జనాలు తరలి రావడం జీర్ణించుకోలేకపోతున్నాడని విమర్శించారు. ఈ తరుణంలో సిపిఐ పార్టీగా దశల వారీగా వివిధ రకాల పోరాటాలకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన వివరించారు. జనవరి 17 నుంచి 30 వరకు అన్ని మండల కార్యాలయాల్లో అర్జీలు ఇవ్వాలని ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు

పార్టీ నాయకత్వం మొత్తం రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల సందర్శన చేయాలని, ఫిబ్రవరి 17వ తారీఖున జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేయాలన్నారు. టిడ్కో ఇల్లు , జగనన్న కాలనీ లబ్ధిదారుల సమస్యలు పై విజయవాడలో ఫిబ్రవరి 22న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హెూదా విభజనల హామీల కొరకు విద్యార్థి యువజన సంఘాలు నిర్వహిస్తున్న బస్సు యాత్ర పోరాటానికి సిపిఐ సంపూర్ణంగా సహ కరించాలని సూచించారు. జనవరి 27వ తారీఖున విశాఖపట్నంలో విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన కోసం జరిగే కార్మిక గర్జనకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని అందుకు అవసరమైన సంఘీభావ కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ గత నవంబర్ నుండి నేటి వరకు జరిగిన పార్టీ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు అదేవిధంగా పార్టీ సభ్యత్వం పూర్తి చేయా లని సూచించారు. జనవరి 10 వ తేదీ లోపు పార్టీ శాఖ సమావేశాలు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు కే శివారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య జె. రామచంద్రయ్య , జల్లా విశ్వనాథ్ ఎం. పార్థ సారధి , సిహెచ్ ప్రభాకర్ , వి. బాల కృష్ణ, జనమాల గురవయ్య , సుధాకర్ రెడ్డి , కె. రాధాకృష్ణ, కుమార్ రెడ్డి, జి శశి కుమార్, బి నదియా, బండి చలపతి, ఉదయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా నిలిచిన నివాస గృహ సముదాయ భవనాన్ని పూర్తిచేస్తాం

- బాలుర గురుకుల సొసైటీ డిప్యూటీ సెక్రటరీ మాధవయ్య.

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల ప్రాంగణంలో అసంపూర్తిగా నిలిచిన నివాస గృహ సముదాయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి చర్యలు చేపడతామని బాలుర గురుకుల సొసైటీ డిప్యూటీ సెక్రటరీ మాధవయ్య చెప్పారు.గురువారం ఆయన స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మాధవయ్య మీడియాతో మాట్లాడుతూ పదేళ్ల క్రితమే కొన్ని అనివార్య కారణాలవల్ల గురుకుల గృహ సముదాయ భవన నిర్మాణం ఆగిందన్నారు.దీనిపై పాఠశాల ప్రధాన ఆచార్యులు గతంలో నివేదిక పంపించినట్టు ఆయన చెప్పారు.అందువల్ల దీనిపై సొసైటీ సెక్రటరీతో మాట్లాడి అవసరమైన నిధులను మంజూరు చేస్తామన్నారు. అలాగే గురుకులంలో కొత్తగా సైన్స్ ప్రయోగశాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇందుకు అవసరమైన పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చింది అన్నారు.గురుకుల పాఠశాల స్థాయిని కళాశాల స్థాయికి అప్గ్రేడ్ విషయం పరిశీలనలో ఉందన్నారు.అలాగే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించే విషయంలో ఎలాంటి రాజీ ప్రసక్తే లేదు అన్నారు.నాణ్యమైన విద్యను బోధించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. పిల్లల ఆరోగ్య విషయంలో కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తిలోకి రావడం వల్ల ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత నర్సును ఆదేశించారు.గురుకుల విద్యార్థుల వసతి గృహంలో దెబ్బతిన్న కిటికీలను మరమతు చేయించడానికి అవసరమైన నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. విద్యలో ఉన్నత ప్రమాణాలు పాటించి ఉత్తీర్ణత శాతం పెంచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.ప్రస్తుతం గురుకులంలో ఫ్యాకల్టీ కొరత కూడా లేదన్నారు. పూర్తిస్థాయిలో విద్యా బోధనకు ఉపాధ్యాయులు నడుం బిగించాలని ఆయన ఆదేశించారు. తదనంతరం ఎనిమిదో తరగతి గదిలోకి వెళ్లి విద్యా బోధనను ఆరా తీశారు.కొన్ని కుశల ప్రశ్నలు వేసి విద్యార్థులలో విద్యార్థుల నుంచి సమాధానం రాబట్టారు.ఈ కార్యక్రమంలో బాలుర గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

దేవస్థానం నూతన సంవత్సరం 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నూతన సంవత్సరం క్యాలెండర్ 2023 ను ఆలయంలోని శ్రీమేధా గురుదక్షిణామూర్తి స్వామివారి సన్నిధి వద్ద శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ సాగర్ బాబు గురువారం ఆవిష్కరించారు. ముందుగా వాటికి ఆలయ వేద పండితులు అర్చకులచే విశేష పూజలు జరిపి కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వీ సాగర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి, పాలకమండలి సభ్యులు వసల సుమతి, ప్రత్యేక ఆహ్వానితులు జులగంటి సుబ్బారావు ,పట్టణ ప్రముఖులు పాలమంగళం రవి,వెంకటసుబ్బయ్య,సెన్నిరు కుప్పం శేఖర్ ,గణేష్ , పత్తిమనిరాజేష్,ఆలయపురోహితులుఅర్ధగిరిస్వామి,వేదపండితులు,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఎస్వీ అన్నదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల : టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గురువారం రూ. 10 లక్షలు విరాళంగా అందింది. చెన్నైకి చెందిన సి. సెంథిల్ కుమార్ అనే భక్తుడు తన సంస్థ అయిన గ్రీన్ డెజిల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఈ విరాళం అందించారు. ఈ మేరకు విరాళపు డిడిని తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఏఈఓ గోపినాథ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవికుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలేశునికి కానుకగా రూ.1.30 కోట్ల స్వర్ణాభరణాలు

విశాలాంధ్ర - తిరుమల : తిరుపతి, చిత్తూరులోని కెవిఆర్ జ్యూవెలర్స్ వ్యవస్థాపకులు కెఆర్.నారాయ ణమూర్తి, వారి సతీమణి కెఎన్.స్వర్ణగౌరి ఇతర కుటుంబ సభ్యులు కలిసి గురువారం తిరుమల శ్రీవారికి మూడు రకాల స్వర్ణాభరణాలను విరాళంగా అందించారు. ఈ ఆభరణాలను శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వై వి. సుబ్బారెడ్డి, ఈవో(ఎఫ్ఏసి) అనిల్ కుమార్ సింఘాల్‌కు అందించారు. దాత అందించిన ఆభరణాలు సుమారు 1756 గ్రాములు బరువుతో దాదాపు రూ. 1.30 కోట్ల విలువ కలవు. వీటిలో మూలవిరాట్ కోసం ఒక జత కర్ణాభరణాలు, శ్రీమలయప్ప స్వామివారికి యజ్ఞోపవీతం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి విలువైన రాళ్లు పొదిగిన మూడు పతకాలు ఉన్నాయి. కాగా, ఇదే దాత గతేడాది డిసెంబరులో సుమారు రూ.3 కోట్లు విలువైన కటి, వరద హస్తాలను శ్రీవారికి కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, ఆలయ డెప్యూటీ ఈవో రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అలిపిరి సప్త గో ప్రదక్షిణ మందిరాన్ని దర్శించిన తమిళనాడు గవర్నర్

విశాలాంధ్ర - తిరుమల : తమిళనాడు గవర్నర్ శ్రీ రవీంద్ర నారాయణ రవి కుటుంబ సమేతంగా గురువారం సాయంత్రం అలిపిరి వద్ద గల టీటీడీ సప్త గో ప్రదక్షిణ మందిరాన్ని దర్శించారు. గో ప్రదక్షిణ మందిర నిర్మాణ దాత శ్రీ ఎ జె శేఖర్ ఈ సందర్భంగా గవర్నర్ దంపతులకు స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులు శ్రీ వేణుగోపాల స్వామికి పూజలు చేసిన అనంతరం గో ప్రదక్షిణ చేసి, గోపూజ నిర్వహించారు. అనంతరం గో తులాభారంలో పాల్గొని గోవుకు సమగ్ర దాణా అందించడానికి రూ 6600 గోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ రెడ్డికి అందజేశారు . టీటీడీ ఆధ్వర్యంలో దాత ఎ జె శేఖర్ సప్త గో ప్రదక్షిణ మందిరాన్ని నిర్మింవ చేయడం అభినందనీయమని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకుపోవాలని గవర్నర్ అన్నారు

వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాలను పరిశీలించిన జేఈవో

- అధికారులకు పలుసూచనలు

విశాలాంధ్ర - తిరుమల : జనవరి 2నుండి 11వ తేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కోసం తిరుపతిలోని 9 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రాలను టీటీడీ జేఈవో సదా భార్గవి గురువారం పరిశీలించారు. అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ ,విష్ణు నివాసం ,గోవిందరాజు స్వామి సత్రాలు,శ్రీనివాసం ,ఇందిర మైదానం ,జీవకోన జిల్లా పరిషత్ హై స్కూల్ , బైరాగి పట్టెడ రామానాయుడు మున్సిపల్ హై స్కూల్ ,ఎంఆర్ పల్లి జడ్పీ హైస్కూల్ , రామచంద్ర పుష్కరిణి వద్ద ఏర్పాటు చేస్తున్న ఈ కౌంటర్లను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు టిఫిన్ అన్న ప్రసాదం పాలు టి తాగునీరు సరఫరా చేయడానికి ముందస్తు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీసుల సహకారంతో టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తగినంత భద్రత ఏర్పాటు చేసుకోవాలని వీజీవోను ఆదేశించారు. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఐటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ,తగినంతమంది సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ,విజిఓ మనోహర్ , శ్వేత డైరెక్టర్ ప్రశాంతి,ఈ ఈ కృష్ణారెడ్డి, డిప్యూటీవో గోవిందరాజన్ తో పాటు పలువురు అధికారులు జేఈఓ వెంట ఉన్నారు. అనంతరం శ్వేత భవనంలో జేఈవో సదా భార్గవి వివిధ శాఖల అధికారులతో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కౌంటర్ కు ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. టోకెన్ల జారీ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి పది రోజుల కోటా పూర్తి అయ్యేంతవరకు నిరంతరాయంగా టోకెన్లు జారీ చేస్తారని ఆమె వివరించారు. అన్ని విభాగాల అధికారులు, కౌంటర్ల వద్ద విధులకు నియమించిన సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆమె సూచించారు.

చీటీల పేరుతో కోట్ల రూపాయలు టోకరా

విశాలాంధ్రు - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని శ్రీ పొట్టి శ్రీరాములు వీధి రైల్వే గేట్ రోడ్డు నందు కాపురం ఉంటున్న పద్మావతి శెట్టి అను మహిళ బట్టల వ్యాపారం చేస్తూ అందర్నీ ఆకర్షించి వారి వద్ద అధిక మొత్తంలో వ్యాపారస్తులు మరియు ఉద్యోగస్తులు ద్వారా చీటీలు వేయించి ఆ చీటీల డబ్బుతో ఊరు వదిలి వెళ్ళిపోయిన వైనం గురువారం సూళ్లూరుపేట పట్టణంలో వెలుగులోకి వచ్చింది, అయితే విషయం తెలుసుకున్న బాధితులు ఆ మహిళ ఇంటి వద్దకు చేరుకొని ఇంట్లో ఉన్న బట్టలను ఎవరికి వారు ఆటోలో బైకుల మీద తీసుకొని వెళుతుండగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అందర్నీ అదుపు చేసి కొంతవరకు బట్టలు రికవరీ చేయడం జరిగింది, ఈ విషయం మీద బాధ్యతలు అడగ్గా ఆ మహిళ సుమారు 12 కోట్లు డబ్బుతో పారిపోయినట్టు ఒక్కో బాధితులు సుమారు 10 లక్షల నుంచి 50 లక్షల వరకు మోసపోయినట్టు మీడియాకు తెలియజేశారు, తమ పిల్లలకు పెళ్లిళ్ల కోసం డబ్బులు దాచుకున్నామని ఇలా లక్షల లక్షల రూపాయలు అందరి దగ్గర వసూలు చేసుకుని చీటీల పేరు తో కోట్ల రూపాయల తో పరారయ్యారని బోరున్న వినిపిస్తున్నారు.

తగ్గిన నేరాలు... పెరిగిన భద్రత

పోలీస్‌శాఖ వార్షిక నివేదిక

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: తిరుపతి జిల్లా పోలీసుశాఖ సాధించిన ప్రగతి, ఛేదించిన కేసులు వివరాలను వెల్లడించేందుకు తిరుపతి ఫార్చ్యూన్ కెన్సెస్ హెూటల్ లో జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి గురువారం 29 న వార్షిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం తిరుపతి అర్బన్ గా ఉన్న మన జిల్లా ఈ సంవత్సరానికి 9 సబ్ డివిజన్లు, 53 పోలీస్ స్టేషన్ లతో రాష్ట్రం లోనే పెద్ద జిల్లా గా అవతరించినది. మన తిరుపతి జిల్లా ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వెలసిన తిరుమల క్షేత్రం, జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీకాళహస్తి, తిరుచానూరు, నారాయణవనం, నాగలాపురం, శ్రీనివాస మంగాపురం లాంటి పుణ్య క్షేత్రాలు, మన దేశానికే తలమాణీకమైన శ్రీహరికోట అంతరిక్ష రాకెట్ కేంద్రం, శ్రీ సిటీ , తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం లతో కూడి వున్నది. 5 విశ్వ విద్యాలయాలతో, అనేక కళాశాలతో కూడి ప్రముఖ విద్యా కేంద్రంగా బాసిల్లుతున్నది. స్విమ్స్, రూయ హాస్పిటల్ , బర్డ్స్ లతోనూ, అనేక కార్పొరేట్ హాస్పిటళ్ల తో రాయలసీమ జిల్లాలకే కాక నెల్లూరు ప్రకాశం జిల్లాలనుంచి కూడా ప్రతిరోజూ వేలాదిమంది వైద్య సదుపాయం కొస వచ్చి పోతున్నారు. తిరుపతి కి ప్రతి రోజు సుమారు 70 నుంచి 80 వేలమంది భక్తులు, విద్య, ఆరోగ్య సదుపాయాల కోసం సుమారు 20 నుంచి 30 వేలమంది వచ్చి పోతుంటారు. మన రాష్ట్రం నుంచే కాక దేశం లోని అన్నీ రాష్ట్రాల ప్రజలు వచ్చి పోతుంటారు. వీరితో పాటు వివిధ నేరస్తులు, దొంగలు కూడా నేరాలు చేయడానికి, చేసిన నేరాల నుంచి తలదాచుకోవడానికి కూడా వచ్చి పోయే అవకాశం ఎక్కువగా వుంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని జిల్లా పోలీస్ శాక పటిష్టమైన బద్రతను చేపడుతు ఉంది. ఈ సంవత్సరం జరిగిన నేరాలను పరిశీలిస్తే దేహ సంబంధిత నేరాలు లో 2021 లో 921 నేరాలు జరగగా 2022 లో 916 నేరాలు జరిగినాయి. హత్యలు (2021 - 45, 2022 - 54) పెరగగా, హత్యా ప్రయత్న నేరాలు (2021 - 92, 2022 - 73) తగ్గినాయి. ఆస్తి సంబంధిత నేరాలు లో 2021 లో 1074 నేరాలు జరగగా 2022 లో 1039 నేరాలు జరిగినాయి. ఆస్తి కోసం హత్యలు (2021 - 1, 2022 - 5), దోపిడీలు (2021 12, 2022-19) లలో పెరగగా బందిపోటు నేరాలు (2021 - 11, 2022-5) రాత్రి పూట ఇంటి దొంగతనాలు (2021 -252, 2022-217) లు తగ్గినాయి. పెరిగిన రికవరీ రేటు గత ఏడాది తో పోలిస్తే 17 అధికం. చోరీ సొత్తుల రికవరీ లో గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం రికవరీ శాతం బాగా పెరిగింది . 2021 లో 42 శాతం (పోయినది 97035512, రికవరీ చేసినది 41064231) కాగా 2022 లో 61 శాతం (పోయినది 100923180, రికవరీ చేసినది 59320355) రికవరీ చేయదమైనది. మహిళలపై జరిగిన అఘాయిత్యాలలో గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం తగ్గినాయి. మానభంగాలు (2021 - 53, 2022 -- 40), నేరాలు (2021 - 68, 2022 - 40) లు తగ్గినాయి. మోసాలు, సైబర్ నేరాలు కు సంబంధించి గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం తగ్గినాయి. చీటింగ్ లు (2021 - 536, 2022 -344), సైబర్ నేరాలు (2021 - 187, 2022 - 1454), నమ్మక ద్రోహాలు (2021 - 45, 2022 - 24). యస్. సి /యస్. టి లపై అట్రాసిటీ నేరాలు తగ్గినాయి. 2021 - 104, 2022 - 67.మొత్తంగా గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం 25 శాతం మేరకు కేసులు తగ్గినాయి. (2021 లో మొత్తం నేరాలు 12101 రిపోర్టు కాగా 2022 లో ఇప్పటికీ 9246 మాత్రమే రిపోర్టు కావడం జరిగినది. కట్టుదిట్టమైన భద్రతను పోలీస్ శాఖ ఏర్పాటు చేయడం ద్వారానే ఇది సాధ్యపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ కులశేఖర్, విమల కుమారి అడిషనల్ ఎస్పీ క్రైమ్స్, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర, సెబ్ ఎన్ఫోర్స్మెంట్ సూపరిండెంట్ స్వాతి , ఎస్ బి డి ఎస్ పి సురేంద్ర రెడ్డి, నరసప్ప, మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ కు సాదర వీడ్కోలు

విశాలాంధ్ర - రేణిగుంట : భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ధనంజయ వై చంద్రచూడ్ కు రేణిగుంట విమానాశ్రయంలో సాదర వీడ్కోలు లభించింది. ఆయన మూడు రోజుల తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకుగాను రేణిగుంట విమానాశ్రయం నుండి గురువారం సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ కు జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందచేసారు. ఆయనకు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఏపీ హైకోర్టు లక్ష్మణరావు, టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి , ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, మూడవ అడిషనల్ జిల్లా జడ్జి వీర్రాజు, ప్రోటోకాల్ మేజిస్ట్రేట్ కోటేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆర్డిఓ రామారావు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ కులశేఖర్, ప్రోటోకాల్ సూపరింటెండెంట్ ధనుంజయ నాయుడు, జిల్లా బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దినకర్ తదితరులు వీడ్కోలు పలికారు.

శ్రీసిటీని సందర్శించిన జాగృతి యాత్రా బృందం

- యాత్రలో పాల్గొన్న 600 మంది సభ్యులు

విశాలాంధ్ర- సత్యవేదు: దేశంలోని వివిధ రాష్ట్రాలు మరియు విదేశాలకు చెందిన సుమారు 600 మందిజాగృతి యాత్ర బృంద సభ్యులు గురువారం శ్రీసిటీ సందర్శించారు. యువ పారిశ్రామికవేత్తలనుత యారుచేసే లక్ష్యంతో జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా ఈ నెల 25న ముంబై నుంచి ప్రారంభమైంది. గురువారం ఉదయం సూళూ రుపేట రైల్వే స్టేషన్ చేరుకొని, అక్కడనుంచి ప్రత్యేక బస్సుల ద్వారా శ్రీసిటీకి విచ్చేశారు. జాగృతి సేవా సంస్థాన్ ఎన్నుకున్న రోల్ మోడల్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో పాటు కొన్ని పరిశ్రమలసీఈవోలను కలిసే అవకాశాన్ని బృంద సభ్యులకు ఈ యాత్ర కల్పిస్తుంది.యాత్రికులకు సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కోవిడ్ కారణంగా రెండేళ్ల విరామం తర్వాత జాగృతి యాత్ర బృందం శ్రీసిటీకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగాలన్న భారతదేశ ఆశయానికి ఊతమిస్తూ, భారీఉద్యోగాల కల్పనతోఅత్యంత అనుకూల వ్యాపార నగరాల్లో ఒకటిగా రూపుదిద్దుకున్నశ్రీసిటీ, జాగృతి యాత్ర దర్శనీయస్థలాల్లోచేర్చబడడం, ఐదవసారి సందర్శనకు రావడం తాము అత్యంత గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు.కచ్చితంగాఈ యాత్ర వారి జీవితాల్లో ఆశిం చిన మార్పునుతీసుకువస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. వారు ఆశించిన మంచి భవిష్యత్తు పొందా లంటూయాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.శ్రీసిటీ ప్రత్యేకతల గురించి వివరిస్తూ, దేశంలోనే అతిపెద్ద వ్యాపార గమ్యస్థానాలలో ఒకటిగా,దేశ వ్యాప్తంగావిదేశీపెట్టు బడులను ఆకర్షించే అవకాశం ఉన్న 'తయారీకి పది గొప్ప ప్రదేశాలలో' ఒకటిగా శ్రీసిటీ ఎదిగిందని రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు.ప్రస్తుతం 28 దేశాల నుండి 200 పైగా కంపెనీలు శ్రీసిటీలో పెట్టుబడి పెట్టాయన్నారు.ఆటోమోటివ్, లోకోమో టివ్స్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్,ఫార్మాస్యూటికల్స్, ఎఫ్ఎంసీజీ, ఫుడ్ ప్రాసెసింగ్, వేర్‌హౌసింగ్ ఇతర పలు విభాగాలకు చెందిన పరిశ్రమలు ఇందులో ఉన్నాయని తెలిపారు. ఈ కంపెనీలన్నీ శ్రీసిటీని 'మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్' గమ్యస్థానంగా మార్చడంతో పాటు ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడే కీలక రంగాలలో దిగుమతి ప్రత్యామ్నాయాలను ఉత్పత్తి చేస్తున్నాయని పేర్కొన్నారు.దేశంలోనే మొట్ట మొదటి కార్బన్-న్యూట్రల్ తయారీ కేంద్రంగా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో, శ్రీసిటీ ప్రారంభం నుండి పలు హరితహిత కార్యక్రమాలను అమలు చేస్తూ, స్థిరమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుతో బహుళ-ఉత్పత్తి పారిశ్రామిక కేంద్రం నుంచి దేశంలో ప్రముఖ వ్యాపార నగరంగా అభివృద్ధి సాధించిందని వివరిం చారు.జాగృతి యాత్రా బృందానికి శ్రీసిటీ సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగుతున్న శ్రీసిటీ, తాము సందర్శనకు వచ్చే ప్రతిసారి కొత్తదనంతో కొత్త పరిశ్రమలతో కనిపిస్తోందని ప్రశంసించారు. తమ యాత్రా బృందానికి ఈ ప్రాంతం నిజంగా ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.యాత్రికులు వివిధ అంశా లపై ప్రశ్నలడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సమావేశం అనంతరం, శ్రీసిటీ పరిసరాలను బృంద సభ్యులు చుట్టిచూశారు. మెగా పారిశ్రామికవాడ మౌలిక వసతులు, అభివృద్ధి పట్ల ఆకర్షితులైన వారు, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.కాగా,ముంబైలోని జాగృతి సేవాసంస్థాన్ స్వచ్ఛంద సంస్థ 2008 నుంచి యువకులను ప్రోత్సహించివారినియువపారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ధ్యేయంతో జాగృతి యాత్ర కార్యక్రమం నిర్వహిస్తోంది.

జనవరి 3న ఎస్వీయూలో పీజీ స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలల్లో 2022 - 2023 విద్యా సంవత్సరానికి ఎం.ఏ, ఎం.కాం , ఎం.ఎస్.సి, ఎం.ఈడి తదితర పిజి కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులు జనవరి 3న సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చని వర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య ఓ . మహమ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఏపిపిజి సెట్ - 2022 లో ర్యాంకులు పొందిన విద్యార్థులు ఎం.ఏ, ఎం.కాం, ఎం.ఎస్.సి, ఎం.ఈడి తదితర పిజి కోర్సుల్లో చేరడానికి మొదటి, రెండవ విడత అడ్మిషన్లు జరిగాయని, కన్వీనర్ కోటాలో ఇప్పటివరకు సీటు పొందని విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని, ఎస్వీయూ పరిధిలోని పిజి కోర్సులలో కొన్ని కేటగిరిలలో సీట్లు మిగిలి ఉన్నందున వాటికోసం ఉన్నత విద్యామండలి ఆదేశాలతో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏపిపిజి సెట్ - 2022లో ర్యాంక్ పొంది ఉంటే జనవరి 3 న ఉదయం 9 గంటలకు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ కార్యాలయాల్లో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని సూచించారు. ఏపిపిజి సెట్ - 2022 ర్యాంక్ పొందిన వారికి మెరిట్ ప్రాతిపదికన క్యాటగిరి వారిగా సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని, విద్యార్థులు సంబంధిత కోర్సులకు చెందిన డిగ్రీ అర్హత కలిగి ఉండాలని, సీట్ మ్యాట్రిక్స్ ఆధారంగా స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలని కోరారు.

చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శిగా ఐరాల ధనచంద్రారెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు ధనచం ద్రారెడ్డిని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ బాబు చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ధనచంద్ర రెడ్డిని అభినందిస్తూ పార్టీకి బలోపేతానికి కృషిచేయాలని తన శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డ ధనచంద్రారెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు తనకు పదవి అప్పగించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. తన మీద నమ్మకంతో పదవి ఇచ్చినందుకు కష్టపడి పార్టీకి బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే శుభ సందర్భంలో అందరికీ స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నిత్యసురేష్‌రెడ్డి, రోజాప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చిగరపల్లి గణేష్ రెడ్డి,35 యర్లంపల్లి ఎంపీటీసీలతారాజేష్ రెడ్డి, ఐరాల ఎంపిటిసి మమతా సురేంద్ర యాదవ్, నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ హరీష్ రెడ్డి, ఐరాల మండల యూత్ కన్వీనర్ భార్గవ్ రెడ్డి, మట్టపల్లి ఉపసర్పంచ్ ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, మండల కో ఆప్షన్ మెంబర్ హారున్ భాష, ఉమాపతి రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,రవిరెడ్డి, ప్రకాష్,రాము, నమాజ్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారత్‌జూడోయాత్రను బిజెపి, జనసేన పార్టీలు అడ్డుకుంటున్నారు

-మాజీ కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను ఆపేందుకు భారతీయ జనతా పార్టీ కుట్రలకు పాల్పడుతున్నారని తెలిపారు. బిజెపి సైతం కరోనా సాకుతో పాదయాత్రను ఆపాలని ప్రయత్నిస్తున్నారని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ జూడో యాత్ర ను ఆపేందుకు కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నారని వారి కుట్రలు పనిచేయదు జోడో యాత్ర పూర్తి అవుతుందని దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం కనిపిస్తుంది తెలిపారు.కారణం అధిక ధరలు టాక్సు ప్రజల ఆదాయం తగ్గిపోవడం అప్పులు పెరిగిపోవడం వీటివల్ల ప్రజలు కన్నీటితో ఉన్నారు. ఓల్డ్ ఇస్ గోల్డ్ అంటున్నారు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఒకటి రెండు తేదీల్లో చాలా ప్రాముఖ్యత కలిగిన రోజులని తెలిపారు. వైకుంఠ ఏకాదశి, జనవరి ఫస్ట్ కు స్థానికులకు ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.ధర్మారెడ్డి మంచి అధికారి, టిటిడి ఆదాయాన్ని పెంచిన అధికారి, పరిపాలనలో మంచి మార్పులు తీసుకొచ్చారని ఆయన కొడుకు చనిపోవడం విషాదకరం, బాధాకరం అని పేర్కొన్నారు. గతంలో ఐవైఆర్ కృష్ణారావు శ్రీనివాసరాజు ఈవోలుగా ఉన్న రోజుల్లో వారి కుటుంబంలో కూడా ఆప్తులు చనిపోవడం జరిగింది అయినా సరే వెంటనే వాళ్లు వచ్చి విధులకు హాజరయ్యారని ఆగమశాస్త్రంలో ఎక్కడ చెప్పలేదు రాకూడదని, వేదాల్లో కూడా ఎక్కడ రాలేదన్నారు.జనవరి ఫస్ట్ రెండో తేదీ వైకుంఠ ఏకాదశి చాలా ప్రాముఖ్యత కలిగిన నేపథ్యంలో వెంటనే ధర్మారెడ్డి విధులకు వచ్చి స్థానికులకు అందరికీ దర్శనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు.

2024 నాటికి గ్రామాల్లోని ప్రతి ఇంటికి నీటి కొళాయిని అందించడమే లక్ష్యం

- సోషల్ డెవలప్మెంట్ ఎక్స్పర్ట్ యల్లసిరి నాగార్జున

విశాలాంధ్ర - పెళ్లకూరు : జల్ జీవన్ మిషన్ (జె జె ఏం) యొక్క ఉద్దేశం 2024 సంవత్సరం నాటికి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి, సురక్షిత మంచినీటి కుళాయిని అందించటం మరియు వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తుందని కలవకూరు సచివాలయంలో కలవకూరు,అనకవోలు పంచాయతీలలో సహాయక సంస్థ రైజస్ ఆధ్వర్యంలో సచివాలయాల్లో జరిగిన అవగాహన సదస్సులో సబ్ డివిజనల్ సోషల్ డెవలప్మెంట్ ఎక్స్పర్ట్ యాలసిరి. నాగా ర్జున, పంచాయతీ సెక్రటరీ,ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొని ఆ సంస్థ యొక్క ఉద్దేశాలు వివరించారు.సబ్ డివిజనల్ సోషల్ డెవలప్మెంట్ ఎక్స్పర్ట్ నాగార్జున మాట్లాడుతూ ఈ సృష్టిలో నీరు జీవకోటికి ప్రాణాధారం.పర్యావరణాన్ని కాపా డుకొంటూ మానవాభివృద్ధినీ సాధించుకునే క్రమంలో జల వనరులది కీలక పాత్ర. జనాభా పెరుగదల ,ఆర్థికాబివృద్ధి,మారుతున్న జీవన సరళి కారణం గా నీటి వినియోగం పెరిగిపోతోన్నది. ఈ భూమి పై ప్రతి ఒక్కరికీ సరిపోయే నీరు ఉన్నపటికీ అన్ని ప్రాంతాలకు, కలాలకు సమానంగా విస్తరించకపోవడమే ప్రధాన సమస్య. జనాభా పెరుగదల,కాలుష్యం పెరుగుదల, వాతావరణం లో అనూహ్య మార్పుల వలన ఎన్నో ప్రాంతాలకు రక్షిత త్రాగునీరు కరువైపోతుంది. ఆరోగ్యకరమైన నీటి నిర్వహణ నెలకొల్పేందుకు ఒక రోజుకు ఒక వ్యక్తికి 55 లీటర్ల నీరు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పట్టిన కార్యక్రమమే జల జీవన్ మిషన్ .అలాగే చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా సుమారు 50 శాతం పైగా అతిసార మరియు అనుబంధ వ్యాధులు 20 నుండి 30 శాతం శ్వాస సంబంధిత వ్యాధులు ఇంకా అనేక వ్యాధులను నివారించవచ్చు.కచ్చితంగా ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రంగా ఉంచుకోవాలి.ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మన చేతుల్లోనే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బ ంది పంచాయతీ కార్యదర్శి సూర్య, ఇంజనీరింగ్ అసిస్టంట్ దన లక్ష్మి,,ప్రజలు మరియు ,రైజస్ టీమ్ ముని రామయ్య,మస్తాన్,పాల్గొన్నారు.

రీ సర్వేన పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - వెంకటగిరి : రెవెన్యూ డివిజనల్ అధికారి, గూడూరు వారు తాసిల్దార్ వెంకటగిరి మరియు మండల సర్వేర్ వెంకటగిరివారితో కలసి వెంకటగిరి మండలం సోమసముద్రం నందు జరుగుతున్న రి సర్వే ని పరిశీలించారు. సర్వే నందు పాల్గొన్న సర్వేయర్లకు మరియు రెవెన్యూ సిబ్బందికు రి -సర్వే క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి , రైతుల హక్కు ప్రకారము సర్వే రికార్డును తయారుచేయాలని సూచించారు.

ఎన్‌సీఆర్‌సీ జిల్లా చైర్మన్‌గా శంకర్ సుజిత్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తిరుపతి జిల్లా చైర్మన్‌గా శ్రీకాళహస్తికి చెందిన విద్యావంతుడు సేవా దృక్పథం కలిగిన కె.శంకర్ సుజిత్ రెడ్డిని నియమించారు. ఇటీవల విజయవాడలో జరిగిన ఎన్ సీఆర్ సీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి సూర్య భాస్కరం జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు ఈయనకు నియామక పత్రం అందజేశారు. శంకర్ సుజిత్ రెడ్డి రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. శంకర్ సుజిత్ రెడ్డి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఆయనను అభినందించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

కలవగుంట భరత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుందాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని సేవలు చేయా లని పలువురు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెకు చెందిన సంఘ సేవకులు, యువనేత కలవగుంట భరత్ రెడ్డిని ఇటీవల జాతీయ వినియో గదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డిని గురువారం తొట్టంబేడు మండలం రామచంద్రాపురంకు చెందిన యువత సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కలవగుంట భరత్ రెడ్డి నిత్యం ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తున్నాం న్నారు. మండలంలో పేదలను ఆదుకుంటూ అందరికీ ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు కలవగుంట భరత్ రెడ్డి చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరుకున్నారు. కలవగుంట భరత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ భాషా, ధనశేఖర్, గోవిందుస్వామి, రమేష్, వెంకటేష్, విజయ్, అబ్బు, నంద, వెంకట్, సూరిబాబు, శీను, సుబహాన్, టి. వెంకటేష్, ఏ. రమేష్, ఆబిద్, రవి, లితీష్, పవన్, దాము తదితరులు పాల్గొన్నారు.

గురుదక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వెలసిన మేధా గురుదక్షిణామూర్తికి గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కరుణాకరన్ గురుకుల్ గురుదక్షిణమూర్తిస్వామి వారి సన్నిధి వద్ద కలశ ప్రతిష్ట ఏర్పాటు చేశారు. వినాయకుని పూజ, కలశ పూజ పలు వైదిక క్రతువులను వైభవంగా నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం గురుదక్షిణామూర్తికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ జలాలతో స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. తదుపరి దక్షిణామూర్తి స్వామికి పలు రకాల సుగంధ, పరిమళ పుష్పాలు, స్వర్ణ ఆభరణాలతో మేధా గురుదక్షిణామూర్తి స్వామివారిని శోభాయమానంగా అలంకరించి విశేష పూజలు చేశారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాలు పర్వత హారతి, చక్ర హారతి, కుంభహారతి, మహా మంగళ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ఎన్సీఆర్సీ ప్రజాసంబంధాల అధికారిగా నెలబల్లి వేణుగోపాల్ రెడ్డి



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర పౌరసంబంధాల అధికారిగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన నెలబల్లి వేణుగోపాల్ రెడ్డిని నియమించారు. ఇటీవల విజయవాడలో ఎన్ సీఆర్ సీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా నెలబల్లి వేణుగోపాల్ రెడ్డిని ఎన్ సీఆర్ సీ పీఆర్వో గా నియమిస్తూ ఆ కమిషన్ జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు నిర్ణయం తీసుకున్నారు.ఆయనకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి సూర్య భాస్కరం నియామక పత్ర అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వేణుగోపాల్ రెడ్డి రెండేళ్ల పాటు ఈ పదవిలోకొనసాగనున్నారు. వేణుగోపాల్ రెడ్డి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేయడంతో పాటు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించాలి

- సాకం నాగరాజ

విశాలాంధ్ర - తిరుపతి : పిల్లలలో పఠనాసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపకులు సాకం నాగరాజ పేర్కొన్నారు. తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడలో గల ఎస్టీయూ భవన్ గ్రంథాలయంలో గురువారం ఎస్టీయూ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ వాణి డిసెంబరు పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందన్నారు. మొబైల్ లను పిల్లలు విపరీతంగా ఉపయోగిస్తున్న నేపథ్యంలో వారికి ఆన్లైన్ లో కూడా పుస్తకాలు చదివే విధంగా వారి దృష్టి మరల్చి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ పుస్తకావిష్కరణలో వాణి మాసపత్రిక ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వర రావుతో కలసి ఆవిష్కరణ చేశారు.

రహదారుల భూసేకరణ వేగవంతం కావాలి: ప్రద్యుమ్న

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రాధాన్యతను గుర్తించాలని భూసేకరణ, పరిహారం చెల్లింపులు చేపట్టి రహదారుల నిర్మాణాల వేగవంతానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్డు రవాణా మరియు ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ పి.ఎస్.ప్రద్యుమ్న సూచించారు. గురువారం మద్యాహ్నం అమరావతి నుండి రాష్ట్ర రోడ్డు రవాణా మరియు ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్ లతో, జాయింట్ కలెక్టర్ లతో ఎన్.హెచ్.ఎ.ఐ. , ఆర్ అండ్ బి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జే.సి. డి.కె.బాలాజీ, ఎన్.హెచ్ పి.డి. హరికృష్ణ, డి.ఆర్.ఓ. శ్రీనివాసరావు పాల్గొన్నారు. పి.ఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల నిర్మాణాలకు రూ.50 వేల కోట్లు అందుబాటులో ఉందని భూసేకరణ, పరిహారాల చెల్లింపు పూర్తి చేసి ప్రారంభంకాని రహదారులను ప్రారంభించాలని, పురోగతిలో ఉన్న రహదారులు వేగవంతం చేయాలని సూచించారు. జే.సి. డి.కె.బాలాజీ వివరిస్తూ జిల్లాలో 232 హెక్టార్ల భూ సేకరణకు సంబంధించి రానున్న జనవరి 9 నాటికి పూర్తి చేస్తామని రేణిగుంట - నాయుడుపేట జాతీయ రహదారికి సంబంధించి పనులు జరుగుతున్నాయని భూసేకరణ విషయంలో సదాబైనామా భూముల వల్ల పరిహార చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని త్వరగా పరిష్కరిస్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అధికారులు, ఎన్.హెచ్.ఎ.ఐ., ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు .

ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉండాలి: తహసిల్దార్



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం కోవిడ్ నిబంధనలు ముందస్తు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయుడు కమిటీకి వెల్లడించారు.తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఉన్నత స్థాయి అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ నాలుగువ విడత సూచికలు వెలువడటంతో ముందస్తు చర్యలపై నిబంధనలు మరియు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవడంపై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించబడినది. కరోనా మరల విజృంభిస్తున్న కారణముగా మండలంలో ప్రతి సచివలయము నందు అనుమానిత కోవిడ్ లక్షణాలు ఉన్న వారికి రాపిడ్ టెస్ట్ ద్వార కరోనా పరీక్షలు నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారిని సచివాలయ పరిధిలో వారంట క్వారంటైన్ సెంటర్ ను ఏర్పాటు చేసి వారికి కోవిడ్ కిట్ మరియు ఆక్సిజన్ సీలిండర్లను అందుబాటులో ఉంచుటకు అన్ని వసతులు కలవు. కావున మండల ప్రజలు అందరు కోవిడ్ జాగ్రత్తలు పాటించ వలెను మరియు మాస్క్ ,జానీటిజర్స్ ఉపయోగించ వలయను ఈ సమావేశంలో ఇన్ చార్జి ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాథ్, ప్రాథమిక వైద్య అధికారి కె మాధవి,సూపర్వైజర్ సుబ్రమణ్యం, విద్యుత్ శాఖ ఏ ఇ పుణ్యకోటి, పోలిస్ శాఖ వారు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేయండి: ఎంపీపీ

విశాలాంధ్ర - పెళ్లకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శుక్రవారం తాల్వాయిపాడు గ్రామంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య , జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి , అధికారులు ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనాలి విజయవంతం చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాల సమస్యలు ఉంటే వాటికి ఈ కార్యక్రమం ద్వారా పరిష్కారం చూపించాలి. ఉదయం 7 గంటల కు తలవాయిపాడు గ్రామంలో గడపగడప మన ప్రభుత్వం11 గంటలకు తాళాయిపాడు జడ్పీ హైస్కూల్ నందు ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ మధ్యాహ్నం రెండు గంటల నుండి పెళ్లకూరు చాగంటి లలితమ్మ కళ్యాణ మండపంలో 13 సచివాలయ పరిధిలో వాలంటీర్లతో పాటు నూతనంగా నియమించిన కనివేర్లతో ఎమ్మెల్యే సంజీవ గారు సమీక్ష సమావేశం నిర్వహిస్తారు కావున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చెయ్యాలి.

ఎస్వీయూలో గిరిజన నవ సమాజ్ ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనెట్ హాల్ నందు గురువారం గిరిజన నవ సమాజ్ ప్రథమ వార్షికోత్సవ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ గిరిజన నవసమాజ సంస్థ గిరిజన ప్రజలకు, విద్యార్థులకు చేస్తున్న సేవలను కొనియాడారు. అన్నివర్గాల ప్రజలను కలుపుకొని వారి సమస్యలను పరిష్కరించడం, విద్య, వైద్యం, ఉపాధి నినాదంతో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయడం గిరిజన నవ సమాజ్ ముఖ్య లక్ష్యమని వ్యవస్థాపక అధ్యక్షులు పాలిత్య శివ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం, ప్రముఖ మిమిక్రీ కళాకారులు విజయ్ కుమార్, సరిగమప సింగర్ పార్వతీ, సినీ సింగర్ దేవా భార్గవ్, నారాయణ, పోతులూరి మాసుం ఇండియా, జనార్ధన్ రాయల్, మూడే రఫీ, చంద్రశేఖర్ నాయక్, ఉత్తరాది విజయ్ కుమార్, బాతా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని వాస్తవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఆర్య వైశ్య కల్యాణ నిలయం లో వి 205 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిల్వర్ స్టార్ కేసీజీఫ్ శ్రీ బండారు శబరీష్ గుప్తా అధికార పర్యటన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షార్ డైరెక్టర్ శ్రీ రామస్వామి వెంకట్రామన్ (అసోసియేట్ డైరెక్టర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు దామానెల్లూరు గవర్నమెంట్ పాఠశాలకు ఐరన్ బీరువా, రైల్వే గేట్ వద్ద గల ఎంపీపీ పాఠశాలకు నాలుగు ప్లాస్టిక్ కుర్చీలు, భవిత పాఠశాలకు స్టేషనరీ ఐటమ్స్ మరియు పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వాస్తవ క్లబ్ అధ్యక్షులు సాయిరాం, కార్యదర్శి వాకిచర్ల సాయినాథ్, ట్రెజరర్ అమృతలూరు వెంకట నరసింహ, వాస్తవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఓజీలి: గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన గురువారం గుర్రంకొండ గ్రామంలో మేనేజింగ్ పార్ట్నర్, సుజిత్ ఇన్ ఫ్రా స్టోన్ క్రషర్స్ బత్తల సుబ్బారెడ్డి సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన బత్తల సుబ్బారెడ్డి కి గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేశారు . గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే సంజీవయ్య గుర్రంకొండ గ్రామంలో ఇంటింటికి వెళ్లి పేదల కోసం ప్రవేశపెట్టిన నవ రత్నాలు పథకం అర్హులకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గడ్డం రమణారెడ్డి జెడ్పిటిసి గుంట మడుగు రవీంద్ర రాజు మండల వైకాపా నాయకులు దేశి రెడ్డి మధు రెడ్డి, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, ముమ్మడి సుబ్బారావు, కొండూరు దామోదర్ రాజు, ఆర్మీనుపాడు ఎంపీటీసీ గుంటమడుగు రఘురామరాజు, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, సర్పంచ్ మాధవి లత ,ఓజిలి తాహసిల్దార్, ఎంపీడీవో రజనీకాంత్, పార్టీ నాయకులు ,కార్యకర్తలు అధికారులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

మహిళలకు టైలరింగ్ ఫ్యాషన్ పై శిక్షణ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతి పరిసర ప్రాంతాలలోని గ్రామీణ పేద మహిళలకు టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ పై వందరోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎలక్ట్రో స్టిల్ క్యాస్టింగ్ లిమిటెడ్ (ఈషీఎల్) ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ ఖండేల్వాల్ తెలిపారు. ఈ వేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు నెలకు 15వేలు నుంచి 18వేల రూపాయల వరకు సంపాదించి కుటుంబాన్ని ఆర్థికపరంగా అభివృద్ధి చేసుకోవ చ్చునని అన్నారు. ఇప్పటికే ఎంతోమంది మహిళలు తమ సమస్త ద్వారా శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగడంతోపాటు వారి కాళ్ళ మీద నిలబడిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో మహిళల సాధికారత కల్పిస్తున్న ఏకైక సంస్థ ఎలక్ట్రో స్టీల్ క్యాస్టింగ్ లిమిటెడ్ అని ఆయన పేర్కొన్నారు.

సంతాపం ప్రకటించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కురుకొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు వెంకటగిరి టౌన్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నిన్న జరిగిన ఘటనలో మృతి చెందిన కుటుంబాలకి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. తీవ్ర మునస్థాపానికి గురిచేసిన కందుకూరులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో తొక్కి సలాటలో మృతి చెందినలి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన వెంకటగిరి టౌన్ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి అవ్వారు సత్యనారాయణ మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన మన కార్యకర్తలు మృతి చందడం పార్టీకి తీరనిలోటుతిరుపతి పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శిపులికొల్లురాజేశ్వరరావుమాట్లాడుతూచంద్రబాబు నాయుడు స్వయంగా హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేశారు వారంతా త్వరగా కోలుకోవాలని ఆయన హాస్పిటల్లో వాళ్ళతో మాట్లాడారుమా అధినాయకుడు ఇంత చేస్తున్నా వైసిపి నాయకులు పనికిమాలిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీయే హత్య చేసిందని అంటున్నాడు కాకానిఈ చౌకబారిన మాటలు మానేసి మృతి చెందిన కుటుంబాలకి మీ ముఖ్యమంత్రి ద్వారా ఆర్థిక సహాయం చేయండి అనే ఎద్దేవా చేశారు శ్రీరామదాసు గంగాధర్ మాట్లాడుతూమృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల డబ్బులు అందిస్తామన్నారు మృతుల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేశారు చంద్ర బాబు ఈ కార్యక్రమంలోటౌన్ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్ తిరుపతి పార్లమెంటు కార్యవర్గ కార్యదర్శి పులికొల్లు రాజేశ్వరరావు తిరుపతి పార్లమెంటు కార్యదర్శి అవ్వారు సత్యనారాయణ ఉన్నారు.

అధికారుల బాధ్యతా రాహిత్యంపై ఆనం ఆగ్రహం

విశాలాంధ్ర. - వెంకటగిరి : తిరుపతి జిల్లాగడపగడపకీ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగాడక్కిలి మండలం వెంబులూరు సచివాలయం పరిధిలోని ర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 22 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని మిట్ట వడ్డి పల్లి లో ప్రారంభించినట్లు తెలిపారు మండల పరిధిలోని 345 మంది 8వ తరగతి విద్యార్థులు మరియు 58 మంది వారి ఉపాధ్యాయ బృందానికి టాబ్స్ పంపిణీ చేశామనివైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడేళ్ల పాలనలో..వెంబులూరు సచివాలయ పరిధిలోనీ 1431 నివాస గృహాలకు..నవరత్నాలు వైఎస్ఆర్ సంక్షేమ పథకాల ద్వారా 4023 మంది లబ్ధిదారులకు 13 కోట్లా 09 లక్షల 67 వేల 349 రూపాయలు నేరుగా వారి ఖాతాలకు జమ చేసాం,పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా 136.97 లక్షలతో పనులు చేపట్టాం సచివాలయ భవనాన్ని 40 లక్షలతో, పాల కేంద్రం భవనాన్ని 17.67 లక్షలతో నిర్మించి పూర్తిచేసాం. రైతు భరోసా కేంద్రం కోసం 21.80 లక్షలు, ఆరోగ్య కేంద్ర నూతన భవనం కోసం 17.5 లక్షలతో పనులు ప్రారంభించాం.మరో 6 లక్షలతో సైడ్ కాలువలు నిర్మించాంనాడు నేడు ద్వారా 60 లక్షలు మం జూరు చేశాం-కమ్మపల్లి ఎంపియుపిఎస్ కోసం 20 లక్షలు, వెంబులూరు ఎంపీయుపిఎస్ కోసం 12 లక్షలు, మిట్ట వడ్డిపల్లి ఎంపీ యుపిఎస్ కోసం 12 లక్షలు, కమ్మపల్లి ఎస్టీ కాలనీ అంగనవాడి స్కూలుకు 16 లక్షలతో పనులుపూర్తిచేస్తున్నాంఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా 127.89 లక్షలతో పనులు మంజూరు జేజేయం ద్వారా ఐదు పనులు కోసం 121.39 లక్షలు 15వ ఆర్థిక సంఘం ద్వారా 3.50 లక్షలు ఎస్ బి ఎం ద్వారా 3 లక్షల కేటాయించాం.సంక్షేమ అభివృధి కార్యక్రమాల అమలు లో అధికారుల నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



పబ్లిసిటీ పిచ్చితోనే ప్రజల ప్రాణాలను పొట్టనబెట్టుకున్నారు : మంత్రి

విశాలాంధ్ర - తిరుమల : చంద్రబాబు నాయుడు తన పబ్లిసిటీ పిచ్చి తోనే ఎనిమిది మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని కందుకూరు ఘటనపై మంత్రి రోజా తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం ఆమె తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం బయట మీడియాతో మాట్లాడుతూ కందుకూరు ఘటన చాలా బాధాకరమని, ఇది చంద్రబాబు చేసిన రాజకీయ హత్యగా ఆమె ఆరోపించారు. సుమోటోగా కేసు తీసుకుని చంద్రబాబుపై హత్య కేసు పెట్టాలని కోర్టులను చేతిలెత్తి వేడుకుంటున్నానని చెప్పారు. గతంలో కూడా పబ్లిసిటీ పిచ్చితో పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు తీసిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శలు గుప్పించారు. కందుకూరు ఘటనలో మృతుల కుటుంబాలకు చంద్రబాబు రూ.2 కోట్లు, క్షతగాత్రులకు కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం కేసులు పెడితే కక్ష సాధింపు చర్యలని ప్రచారం చేస్తారనీ, అందుకే కోర్టులు సుమోటోగా కేసును స్వీకరించాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. నారా లోకేష్ ఐరన్ లెగ్ అనీ, ఆయన పాదయాత్ర ప్రకటించిన రోజే 8 మంది ప్రాణాలు కోల్పోయారని రోజా ఎద్దేవా చేశారు.

గోపాలకృష్ణాపురం పంచాయితీలలో టిడిపి పర్యటన

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలం రూరల్ తోరూర్ మరియుగోపాలకృష్ణాపురం పంచాయితీలలో మహిళలతో చిత్తూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి బాసంతి మాట మంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు ఎదురుకుంటున్న సమస్యలు తెలిపారు.గతంలో నలభై ఐదు ఏళ్ళకే పెంక్షన్లు ఇస్తామని చెప్పి ఓట్లు గుంజుకుని అధికారం వచ్చాక నిబంధనలు పెట్టి, అంగవైకల్యం కలిగిన చిన్నారికి కూడా పెంక్షన్ లు రానివ్వకుండా చేసిన ఘనత వైస్ జగన్మోహన్‌రెడ్డికే సాధ్యం అని, అధిక ధరల వలన ప్రజలుపడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని , అధికారం రాకముందు కులం చూడం మతం చూడం పార్టీ చూడం అని చెప్పి అధికారం వచ్చాక పార్టీ చూసి ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందని మహిళకు నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదని మహిళలకు భద్రత లేకుండా పోయిందని,ఇలా అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చాక ఒక మాట మార్చడం సబబు కాదు, కచ్చితంగా గద్దె దించుతం అని మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు,ఈ కార్యక్రమం లో నగరి నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి నాగారత్న, పుత్తూరు వట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మోహన ,వరలక్ష్మి, రుక్కమ్మ, భువనేశ్వరి మాజీ సర్పంచ్ హేమావతి, అనిత, వల్లెమ్మ, సరస్సమ్మ, రూరల్ అధ్యక్షులు రవికుమార్, రూరల్ ప్రధాన కార్యదర్శి ఆరవ బాలాజీ, ఎస్ టీ సెల్ అధ్యక్షులు హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జీ.ఓ. అమలు చేయాలి

తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలంలోని ఆల్ ఇండియా అంబేద్కర్ నాయకులు కన్వీనర్ గుజ్జెలి మహేష్. మరియు సమాచార హక్కుల ఐక్య వేదిక పుత్తూరు కన్వీనర్ మురగారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళితుల స్మశాన వాటికి సంబంధించి దళితులకు స్మశాన వాటిక భూమిని మంజూరు చేయాలని ఇచ్చిన జీవో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ వివిధమే. ఈ జీవో వచ్చినట్టు నుండి నేటి వరకు ఇంతవరకు నారాయణవనం మండలం తిరువట్యయం గ్రామం ప్రజలు గురువారం నారాయణవనం తాసిల్దార్ కార్యాలయం ముందు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవాను తక్షణమే అమలు చేసి దళితులకు స్మశాన వాటిక భూమిను వెంటనే చూపించి అమలు చేయాలని కోరుతూ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గుజ్జెల్లి మహేష్ మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశంలో స్వాతంత్రం వచ్చి 76ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ దళితులు స్మశాన వాటిక కొరకు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ వినతి పత్రాలు సమర్పించుకునే దీనస్థితిలో ఉన్నారంటే అటు దేశంలోని ఇటు రాష్ట్రం లోనూ దళితుల పరిస్థితి ఇంత దేని స్థితిలో ఉందో అందరికి అర్థమవుతుందంటూ ఆవేదనతో ఈరోజు ఈ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్నాం అంటే అర్థమవతుంది అని తెలిపారు. అలాగే మండలములో ఉన్న కొండలను గుట్టలను మట్టి మరియు గ్రావెల్ ఆక్రమణదారుల నుండి కాపాడి పర్యావరణాన్ని కాపాడాలని తహసీల్దారు గారికి వినతిపత్రం ఇవ్వదము జరిగినది ఈ కార్యక్రములో పెద్ద ఎత్తున మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కర్ణాటక మహిళా కమిషన్ అధ్యక్షురాలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు ప్రమీలనాయుడు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సీడీపీవో బి.శాంతి దుర్గ, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా పనిచేయండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలో కే.కే.కళ్యాణమండపంనందు సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటీర్లతో శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సమావేశమ య్యారు ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువచ్చేలా మీరం దరూ పనిచేయాలని ఆయన కోరారు.గడప వద్దకే పాలన తీసుకువచ్చి, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం జగనన్న చేశారని అన్నార.వాలంటీర్ వ్యవస్థను,సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి దేశం యావత్తు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వైపు చూసేలా చేశారని అన్నారు.అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సంజీవయ్య అన్నారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట మండల అధ్యక్షురాలు కోరుకొండ ధనలక్ష్మి ,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,షేక్ రఫీ, వైఎస్ఆర్సిపి నాయకులు కలికి మాధవరెడ్డి, ప్రముఖన్యాయవాది చదలవాడ కుమార్, కిషోర్ తదితరులు హాజరైనారు.

నారాయణపురంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలం నారాయణపురం గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. నారాయణపురంలో ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరపీడితులకు వైద్య సేవలు అందించారు. ఇక ఈ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. నారాయణపురం పంచాయతీ ప్రజలకు విఆర్ఓ కిరణ్ అందిస్తున్న సేవలు పై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వీఆర్వో కిరణ్ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేస్తున్నారని గ్రామంలో పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్ డీ సురేంద్ర, వీఆర్వో కిరణ్, ఏఎన్ఎం అరుణ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయము, పుత్తూరు

ఆర్.ఓ.సి. నెం.1851/2020/ఎఫ్.1.

ప్రకటన

ఎస్.జి.టి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆదేశాల మేరకు పుత్తూరు పట్టణ ప్రజలు మరియు వ్యాపారస్థులకు పుత్తూరు కమీషనర్‌గారు తెలియజేయడమేమనగా.

నిషేధితమైన అంశాలు	చెల్లించవలసిన అపరాధ రుసుము
ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ (సింగిల్ యూస్) తయారీ అమ్మకం పంపిణీ, నిల్వను మరియు ప్లాస్టిక్‌ను బహిరంగంగా కాల్చుట నిషేధించడమైనది. ప్రస్తుతం వాడకంలో ఉన్న 75మైక్రాన్ల పైబడిన ప్లాస్టిక్ వినియోగం 31-12-2022 వరకు మాత్రమే ఆమోదించడమైనది. 01.01.2023నుండి 125 మైక్రాన్ల పైబడిన ప్లాస్టిక్ మాత్రమే ఉపయోగించవలసినదిగా ఆదేశించడమైనది.	వినియోగదారులకు రూ. 250-500 దుకాణ దారులకు రూ. 2500-5000
కన్స్ట్రక్షన్ మరియు డెమాలీషన్ (భవన నిర్మాణము మరియు కూల్చి వేయడం) చెత్తను ఇతర ప్రదేశాలలో వేయడం నిషేధించడమైనది.	రూ. 250/టన్
బహిరంగ మల మూత్ర విసర్జన నిషేధించడమైనది.	రూ. 100-500.

పైన తెలిపిన ఆదేశాలను ఉల్లఘించిన వారిపై ఎన్జీటి మరియు ఏపి మునిసిపాలిటీ చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకొనబడును.

కమిషనరు,
పుత్తూరు పురపాలక సంఘము.